కురవి: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి సామగ్రితో వస్తున్న సిబ్బంది

చిన్నగూడూరు: చిన్నగూడూరు హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో వేసిన టెంట్లు

డోర్నకల్: తోడేళ్లగూడెం వస్తున్న ఎన్నికల సిబ్బంది

కేసముద్రం : కేసముద్రం చేరుకున్న పోలింగ్ సిబ్బంది

పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 1,809 పోలింగ్ కేంద్రాలు
- మొత్తం ఓటర్లు 15,32,366 మంది
- పోలింగ్ సిబ్బంది 8,683, పోలీస్ సిబ్బంది 6వేలు
- సామగ్రితో కేంద్రాలకు తరలిన సిబ్బంది

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

డోర్నకల్/ గార్ల/ కురవి/ నర్సింహుల పేట/ ఇనుగుర్తి/ కేసముద్రం/ దంతాలపల్లి/ నెల్లికుదురు/ చిన్నగూడూరు/ పెద్దవంగర/ తొర్రూరు, మే 12: పార్లమెంట్ ఎన్నికల్లో సోమవారం జరిగే పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. డోర్నకల్ మండలంలో 41 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఓటర్లు మొత్తం 39,410 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. అందులో పురుషులు 19,194, స్త్రీలు 20,213, ఇతరులు ముగ్గురు ఉన్నారు. గార్ల మండలం 31 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, 30,339 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 15,523, స్త్రీలు 14,875 మంది ఉన్నారు. కురవి మండలంలో 56, సీరోలు మండలంలో 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నర్సింహుల పేట మండలంలో 26 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 22 గ్రామ పంచాయతీల్లో 24,459 ఓటర్లు ఉండగా, పురుషులు 11,991, మహిళలు 12,466 ఉన్నారు. 138 మంది హోమ్ ఓటర్లు ఉండగా, 53 మంది పురుషులు, 85 మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు 104 మంది సిబ్బంది ఏర్పాటు చేశారు. మండలంలో పురుష ఓటర్ల కంటే మహిళలు 475 ఎక్కువగా ఉన్నారు. ఇనుగుర్తి మండలంలో 22 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మండలంలో మొత్తం 1,8055 మంది ఓటర్లు ఉన్నారని, అందులో మహిళలు 9,097, పురుషులు 8,958మంది ఉన్నారు. మండల కేంద్రంలోని 59వ పోలింగ్ బూత్ ఆదర్శ పోలింగ్ కేంద్రంగా, 63వ పోలింగ్‌బూత్ మహిళా పోలింగ్ కేంద్రంగా ఎంపికయ్యాయని ఇన్‌చార్జి తహసీల్దార్ తల్లూరి దామోదర్ తెలిపారు. కేసముద్రం మండలంలో 54 పోలింగ్ స్టేషన్లు ఉండగా, వాటిలో వెబ్‌కాస్టింగ్, సీసీ టీవీలను ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలోని 51వ పోలింగ్ స్టేషన్ మోడల్ పోలింగ్ స్టేషన్‌గా గుర్తించారు. ఈ పోలింగ్ స్టేషన్‌ను జీపీ సిబ్బంది మామిడి తోరణాలు, బెలూన్స్, ముగ్గులతో అలంకరించారు. దంతాలపల్లి మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలో 30 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. 24,271 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నెల్లికుదురు మండలంలో 40వేల 71 మంది ఓటర్లు ఉన్నారు. 5రూట్లలో 32 లొకేషన్‌లో 45 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అదనపు సహాయక రిటర్నింగ్ అధికారి రాజు తెలిపారు. మొత్తం 45 మంది పీవోలు, 45 మంది ఓపీవోలు, 90 ఓపీవోలను నియమించారు. పోలింగ్ కేంద్రాల్లో వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. 95 మంది పోలీసులను బందోబస్తు ఉండనున్నట్లు ఎస్సై కే క్రాంతి కిరణ్ తెలిపారు. చిన్నగూడూరు మండలంలో 15 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలీస్, సీఆర్‌పీఎఫ్ జవాన్లు బందోబస్తు చేపట్టనున్నారు. పోలింగ్ కేంద్రాన్ని ఎస్సై రూన్సీ, ఎంపీడీవో రామారావు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పెద్దవంగర మండలంలోని 20 గ్రామాల్లో 31 పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘాతోపాటు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బందికి సమస్యలు లేకుండా చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు సూచించడంతో కేంద్రాలను ఎంపీడీవో వేణుమాధవ్ పరిశీలించారు. తొర్రూరు పట్టణంతోపాటు 29 గ్రామాల్లో 57 కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల సిబ్బంది డీఆర్సీ కేంద్రాల నుంచి ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, ఇతర సామగ్రి తీసుకొని రూట్ల వారీగా ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద బీఎల్‌ఓలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయగా, ఓటర్ల సమస్యలను పరిష్కరించేందుకు బీఎల్‌ఓల ఫోన్ నంబర్లను కేంద్రాల వద్ద రాయించారు. మండలంలో 65,497 మంది ఓటర్లు ఉండగా, 32,479 పురుషులు, 33,013 మహిళలు, ఐదుగురు ఇతరులు.

మహబూబాబాద్‌లో పోలింగ్ సామగ్రిని చూసుకుంటున్న సిబ్బంది

నెల్లికుదురు మండల కేంద్రంలోని ఆదర్శ పోలింగ్ కేంద్రం

మహబూబాబాద్‌లోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో పోలింగ్ సామగ్రి సరిచూసుకుంటున్న సిబ్బంది

మహబూబాబాద్, మే 12 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలో మొత్తం 15,32,366 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 7,84,424 మహిళలు, 7,47,836 మంది పురుషులు, 106 మంది ఇతరులు ఉన్నారు. మొత్తం 1,809 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 8,683 మంది పోలింగ్ సిబ్బంది, సుమారు 6వేల మంది పోలీసులు నియమితులయ్యారు. మరో 1500 మంది కేంద్ర బలగాలను విధుల్లో బందోబస్తు ఉంటారు. ఎన్నికల సామగ్రిని సిబ్బందికి ఆదివారం పంపిణీ చేశారు.

ఉదయం 7గంటల నుంచే ప్రారంభం

మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 1,809 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది ఈవీఎంలతో ఇప్పటికే చేరుకున్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో మహబూబాబాద్ నియోజకవర్గం, మరిపెడలోని సెయింట్ అగస్టీ పాఠశాలలో డోర్నకల్ నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల సామగ్రిని సిబ్బందికి పంపిణీ చేశారు. వారు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బస్సులు, ఇతర వాహనాల్లో ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసుకొని ఉదయం 7గంటల నుంచి పోలింగ్ ప్రక్రియను ప్రారంభించనున్నారు.

నాలుగు నియోజకవర్గాల్లో 4గంటల వరకే..

నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సోమవారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6గంటల వరకు కొనసాగనుంది. ములుగు, ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పూర్తికానుంది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు ఎన్నికల సిబ్బందిని నియమించారు. వీటితోపాటు మైక్రో అబ్జర్వర్, వీడియోగ్రాఫర్ ఇద్దరిలో ఒకరు ఉండేలా ఏర్పాట్లు చేశారు. 1,809 పోలింగ్ కేంద్రాల్లో 317 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. పార్లమెంట్ పరిధిలో పోలింగ్ కోసం బ్యాలెట్ యూనిట్లు 4,502, కంట్రోల్ యూనిట్లు 2,231, వీవీ ప్యాట్స్ 3,821 కేటాయించారు. 2060 ప్రిసైడింగ్ అధికారులు, 2,060 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 4,120 ఇతర పోలింగ్ సిబ్బంది, 317మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు.

నెల్లికుదురు: పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న అధికారులు, పోలీసులు

మహబూబాబాద్‌లో బస్సులో పోలింగ్ సిబ్బంది

పోలింగ్ సామగ్రితో తొర్రూరుకు వస్తున్న సిబ్బంది

మహబూబాబాద్ నుంచి పోలింగ్ సామగ్రితో పోలింగ్ బూత్‌లకు తరలుతున్న సిబ్బంది

కేసముద్రం : మామిడి తోరణాలు కడుతున్న జీపీ సిబ్బంది

పెద్దవంగర: గంట్లకుంటకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

దంతాలపల్లి: ఆగపేటలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

పెద్దవంగర: పోచారంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బందితో ఎంపీడీవో వేణుమాధవ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, the undersigned **RONDLA SRIKAR REDDY** (New Name), previously called **RONDLA S REDDY** (Old Name), and residing at # H.No. 1-1-490/1/111/402, Rachana Nilayam, Chaithanya Puri Colony, Warangal-Hanumakonda - 506004.
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

- ఓటర్లు క్యూపద్ధతి పాటించేలా చూడాలి
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, మే 12: పోలింగ్ కేంద్రాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కాలేజీ, మరిపెడలో ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సందర్శించారు. ఈవీఎంల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూ పద్ధతి పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 6గంటల వరకు ఉంటుందని చెప్పారు. అప్పటివరకు పోలింగ్ సెంటర్ ఆవరణలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శాంతియుత వాతావరణం, స్వేచ్ఛా వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలన్నారు.

మహబూబాబాద్‌లోని ఈవీఎంల పంపిణీ కేంద్రం వద్ద ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

బాధిత కుటుంబ సభ్యులకు రెడ్యానాయక్ పరామర్శ

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

చిన్నగూడూరు, మే 12: మండలంలోని మేఘ్యాతండాకు చెందిన బాదావత్ అశోక్(28), బాదావత్ దుబ్బు (60) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ బాధిత కుటుంబాలను పరామర్శించారు. పార్థివదేహాలపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు వల్లూరి చెన్నారెడ్డి, బాదావత్ సురేష్, రాము, చిరంజీవి ఉన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

దంతాలపల్లి, మే 12: మండలంలోని పెద్దముప్పారంలో శ్రీభూనీలా సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి, జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, హిమబిందు ఆధ్వర్యంలో కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. కార్యక్రమంలో విద్యాసాగర్‌రెడ్డి, స్వరూప్‌రెడ్డి, అచ్చుత్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


వేంకటేశ్వరస్వామి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

ఘనంగా దుర్గమ్మ బోనాలు

కేసముద్రం, మే 12: మండలంలోని బ్రహ్మంగారి తండాలో ఆదివారం దుర్గమ్మ బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. మహిళలు నీళ్ల బోనాలతో దుర్గమ్మ ఆలయానికి చేరుకొని పూజలు చేశారు. పసుపు, కుంకుమలతో మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తండావాసులు తెలిపారు.

చెక్‌పోస్ట్ పరిశీలన

దంతాలపల్లి, మే 12: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని సూర్యపేట రహదారిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను ఆదివారం జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు మాక్రాత్ ద్రూపతి పరిశీలించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి డబ్బు, మద్యం తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు.

దంతాలపల్లిలోని చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు ఉమాక్రాత్ ద్రూపతి

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

పెద్దవంగర, మే 12: మండలంలోని కొరిపల్లిలో తాళ్లపెల్లి నవీన్ ఇటీవల మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శోభ, నాయకులు జ్ఞానేశ్వరచారి, వెంకట్‌రెడ్డి, వెంకన్న, ముజీబుద్ధీన్, రత్నాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యాకన్న, ఎండీ యాకుబ్, భిక్షం, ఊహ, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.


మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ఆకుపై తల్లి ప్రేమ

గార్ల, మే 12: మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్‌లో క్రాఫ్ట్ టీచర్ రాలచెట్టు ఆకుపై తల్లి ప్రేమ ప్రతిబింబించేలా ఆర్టిస్ట్ రాము దొర చిత్రం గీశాడు. గతంలో పలు చిత్రాలు గీసి పలువురి అభినందనలు పొందాడు. మాతృత్వంపై రాల ఆకుపై చిత్రించడంపై ఆనందం వ్యక్తం చేశాడు.

ఆర్టిస్ట్ రాము దొర ఆకుతో చేసిన చిత్రం